

నేటి దినపత్రిక

**19** వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

గురువారం,18 డిశంబర్ 2025

8 పేజీలు


## కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో

# ఏపీ బీజేపీ నేతల భేటీ

**- రాష్ట్ర అభివృద్ధిపై పలువురు కేంద్ర మంత్రులతో చర్చలు**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఏపీ బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్,రాష్ట్రఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించిన సంక్షేమ పథకాలు, సుపరిపాలన విధానాలను ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతంగా పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తున్న తీరు ప్రజలకు వివరిస్తూ ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్-మోడీ సుపరి పాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నట్లు అమిత్ షాకు

- తరువాయి 2లో..

## తొలి రోజు కలెక్టర్ల సదస్సులో

# జిల్లా కలెక్టర్ నాగరాణి

**- జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీకి వస్తానని సిఎం వెల్లడి**





**అమరావతి/భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 17,18 తేదీలలో రెండు రోజులపాటు రాష్ట్ర సచివాలయంలో నిర్వహించనున్న 5వ కలెక్టర్ల సదస్సులో తొలి రోజు బుధవారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. సుపరిపాలన, సుస్థిరాభి వృద్ధి, సంక్షేమం అజెండాగా కలెక్టర్ల సదస్సు తొలి రోజు ప్రారంభమైంది. జీఎస్డీపీ లక్ష్యాలు, ఇండికేటర్లు, సుస్థిరాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కేంద్ర నిధులను వివిధ ప్రభుత్వ శాఖలు ఏ విధంగా వినియోగించాయి,యూసీలను ఏ మేరకు జారీ చేశాయనే అంశాలపై సమీక్ష జరిగింది. సూపర్ సిక్స్ పథకాల అమలు,ఇ-ఆఫీస్,డేటాడ్రివెన్ గవర్నెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష జరిగింది. అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లుఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉగాది నాటికి ఐదు లక్షల గృహ ప్రవేశాలు కార్యక్రమానికి సిద్ధం చేయాలన్నారు.ప్రజా ఫిర్యాదులకు సంబంధించి జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మికంగాతనిఖీకి వస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌కు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జనవరి 15లోపు కేంద్ర పథకాల నిధులు పూర్తిగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇకపై ప్రతి ఫైలు కూడా ఈ ఫైల్ గానే నిర్వహించాలని, జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకుఅన్నిసేవలుఆన్లైన్లోనే అందించను న్నామని,ఈదిశగా జిల్లాకలెక్టర్లుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.ఈ నెల18 రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫారెన్స్ కొనసాగనున్నది.

## గుండె పోటుతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని లిఖితపూడి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లంకలపల్లి సాయిబాబు (30) మంగళవారం మృతి చెందారు. నరసాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిగిన సమావేశానికి హాజరైన ఆయన బైక్ పై బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా స్థానిక ఇసుక ర్యాంపు సమీపంలో గుండెపోటు రావడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకోసం తీసుకువెళ్లారు.అప్పటికేమృతి చెందినట్లు వైద్యులు

- తరువాయి 2లో..

## ఏలూరుకి చంటి -

# 'పశ్చిమ'కి రామరాజు

**- రెండు జిల్లాలకు టీడీపీ అధ్యక్షులు ఖరారు**
**- ఇక అధికారిక ప్రకటనే తరువాయి**

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఏలూరు జిల్లాకు ఎమ్మెల్యే బడేటి చంటి,పశ్చిమ గోదావరికి మంతెన రామరాజు లను పార్టీ జిల్లా అధ్యక్షులుగా టీడీపీఖరారు చేసింది. జిల్లా అధ్యక్షుల ఎంపికలో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నాయా అంటూమంగళవారంపార్టీఆరా తీయడం తో ఎవరెవరికి లైన్ క్లియర్ అయిందో బట్టబయలు అయింది. పూర్తి కసరత్తు తరువాత జిల్లా, రాష్ట్ర కమిటీ లను త్వరలో అధికారికం గా ప్రకటిస్తారు.

**- పార్టీలో అందరూ అనుకున్నట్టే -**జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఏలూరు జిల్లాకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేరు ఖరారు అయింది. ఇంతకుముందు జిల్లా అధ్యక్షుడిగా గన్ని వీరాంజనేయులు దాదాపు ఐదేళ్ల కు పైగా ఉన్నారు. ఈసారి కూడా పార్టీ అవకాశం ఇస్తే జిల్లా భాధ్యత లో కొనసాగటానికి గన్ని సిద్ధమయ్యారు. అయితే పార్టీ గన్నికి అవకాశం ఇవ్వని పక్షంలో ఎమ్మెల్యే బడేటి చంటికి ఇవ్వాలని పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయాం వ్యక్తతం చేశారు. గడచిన నాలుగు నెలలుగా దీనిపై తర్జన భర్జనలు సాగాయి. ఎక్కువ మంది అభిప్రాయానానికే టీడీపీ మొగ్గు చూపి ఎమ్మెల్యే బడేటి చంటికి దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీనికి తోడు పొరుగు జిల్లాల్లో కూడా సామాజిక వర్గాల వారీగా సమతూకంవేశారు. చివరికి కాపుసామాజిక వర్గానికి ఏలూరు జిల్లాను కేటాయిస్తూ ఎంపికలో ఏకాభిప్రాయంకోసం మంగళవారం కొందరిని సంప్రదించింది.ఇదే సమయంలో పార్టీ కార్యాలయంకు వెళ్లన ఎమ్మెల్యే బడేటి చంటికి అనేకమంది అభినందనలు తెలిపారు. గన్ని వీరాంజనేయులు సైతంచంటికి అభినందనలు తెలియచేసారు. దీనితో ఏలూరుతో

- తరువాయి 2లో..

## కలెక్టర్ల సదస్సుకు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సు మొదటి రోజు కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు. ఇకపై రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లు గ్రీవెన్సుల సత్వర పరిష్కారంపై దృష్టి ప్రజల్లో సంతృప్త స్థాయే ప్రభుత్వానికి ముఖ్యం అని జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# 27న నిర్వహించే హిందూ సమ్మేళన కరపత్రావిష్కరణ



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 27వ తేదీ నిర్వహించే హిందూ సమ్మేళన బహిరంగ సభ కరపత్రాన్ని బుధవారం స్థానిక శివాలయ ప్రాంగణంలో ప్రముఖ హిందూ వాది చాట్రాతి యుగంధర్, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నేత సతీష్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ బుధవారం శివాలయం ప్రాంగణంలో నిర్వహించే హిందూ సమ్మేళన బహిరంగ సభకు ముఖ్య ప్రసంగకులుగా రాధా మనోహర్ దాస్ పాల్గొంటున్నారని, ఈ సభ ప్రారంభానికి ముందు గ్రామంలో ర్యాలీగా బయలుదేరి సభకు చేరుకోవటం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి మండల హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని, వచ్చిన హిందూ బంధువులకు ఎటువంటి ఇబ్బందులకు కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో అను మోలు సంధ్యారాణి, దామిశెట్టి సాయి విశ్వనాథ్, పసుమర్తి రాము,మరీదువెంకట నాగేశ్వరరావు,జట్ల రాంబాబు, శ్యామసుందర్రావు,పూర్ణ శేఖర్, నూతి రవికుమార్,వంటిపల్లి కృష్ణ,జయరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో రోడ్డు ఆక్రమణల తొలగింపు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి అడ్డదిడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించి, వాహనదారులకు, పాదచారులకు సాఫీగా ప్రయాణించే వీలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఏఎస్పీ సుస్మిత,మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇన్‌స్పెక్టర్ ఎం.వి.సుభాష్, పోలీస్, మున్సిపల్ , రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఆక్రమణల గుర్తింపు రోడ్డు పక్కన ఆక్రమణలు చేసి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ప్రాంతాలను అధికారులు గుర్తించారు.చిరు వ్యాపారులకు సూచనలు రోడ్డుపై అడ్డంగా ఉన్న చిరు వ్యాపారులు,తోపుడు బండ్ల వ్యాపారుల వల్ల ట్రాఫిక్ స్తంభిస్తున్న విషయాన్ని గమనించిన అధికారులు,వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాలను సూచిస్తూ, రోడ్డుపై అవరోధాలు కలిగించ వద్దని హెచ్చరించారు.ట్రాఫిక్ నియంత్రణ ప్రధాన కూడళ్లలో అడ్డంగా ఉన్న కట్టడాలను,బోర్డులను తొలగించి రోడ్లను వెడల్పుగా మార్చడం ద్వారా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు.

– అధికారుల హెచ్చరిక –ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి కూడా ఆటంకం కలుగుతోందని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ సమస్యపై ఏఎస్పీ,కమిషనర్ చొరవ తీసుకుని రోడ్లను క్లియర్ చేయించడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ చర్య వల్ల పట్టణంలో ప్రయాణం సులభతరం అవుతుందని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

# సంతృప్తి స్థాయిలో రైతు బజార్ నిర్వహణ,ధరలుపై ప్రజాభిప్రాయం

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచనల మేరకు భీమవరం రైతు బజార్ లో సౌకర్యాలు, కూరగాయలు ధరలు పై ప్రజల నుండి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిర్యాదులు బాక్స్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు ఓపెన్ చేసి ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. రైతు బజార్లో సైకిల్ స్టాండు ఏర్పాటు చేయాలని, స్టాల్స్ నెంబర్లను, కూరగాయల ధరలు ఎప్పటికప్పుడు డిస్ప్లేచేయాలని ఫిర్యాదుల ద్వారా తెలియజేయడం జరిగింది.బహిరంగ మార్కెట్ కన్నా రైతు బజార్లో కూరగాయల ధరలు సంతృప్తికరంగా, తాజాగా ఉన్నవని ప్రజలఅభిప్రాయాల్లో తెలియజేయడం గమనించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

# పెన్షన్ ఎవరి దయాభిక్ష కాదు - ఉద్యోగుల ప్రాథమిక హక్కు






**ఏలూరు,మేజర్ న్యూస్ :** రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి ఆటానమస్ కళాశాల ఆడియో విజువల్ హాల్ నందు జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమం అధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి ఎల్.వెంకటేశ్వర రావు కార్యదర్శి నివేదికను సమర్పించారు.కోశాధికారి పి.ఆంజనేయులు అసోసియేషన్ ఆర్థిక పరిస్థితిని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఏ.రామరాజు,అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎన్.సి.డేనియల్ మాట్లాడుతూ పెన్షనర్ల ఆశాజ్యోతి,సేవామూర్తి ధరమ్ స్వరూప్ నకారా సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆర్.సి.టి.ఏ.రాష్ట్ర ఉపాధ్యకులు ఎల్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ ఎవరి దయాభిక్ష కాదని,ఉద్యోగి ప్రాథమిక హక్కు అని అందించిన సేవలకు ఉద్యోగికి ఇచ్చే గౌరవం,మర్యాద అని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులుగా విశేష సేవలు అందించిన డాక్టర్ కె.వి.ఆర్.ఎన్. ఎస్.కొండయ్యరావు, వి.డేనియల్,డాక్టర్ సి.రవి,ఎల్. వెంకటేశ్వరరావు,డి.బ్రహ్మేశ్వరి, సీనియర్ సభ్యులు ఎన్.వి.సుబ్బారావులను శాలువా,జ్ఞాపిక,పూలమాలతో ఘనంగా సత్కరించారు.తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అసోసియేషన్‌కు సమాజానికి మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి డాక్టర్ ఏ.ఉత్తమదుర్గ,కార్యవర్గ సభ్యులు ఎం.సంపదరావు,డాక్టర్ కె.రాణి,డాక్టర్ కె.శ్రీకాంత్,డాక్టర్ కాజ బాలకృష్ణారావు, కె.పి.ఆర్.శేషగిరిరావు, ఎం.రమాసత్యవతి తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ ఏ.వీరభద్రరావు స్వాగతం పలికి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముందుగా డి.ఎస్.నకార చిత్ర పటానికి,పోరాట యోధుడు,అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి విశేష సేవలు అందించిన మహనీయుడు, పూర్వపు టీచర్ ఎం.ఎల్.సి., శతజయంతి జరుగుతున్న ఎం.జె.మాణిక్యారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఏపీ బీజేపీ నేతల భేటీ

మొదటిపేజి తరువాయి

వివరించారు. దీనితోపాటు ఏపీకి సంబంధించి పలు కీలక అభివృద్ధి అంశాలతో వారు చర్చించారు.అనంతరం బిజెపి కేంద్ర కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ భవనంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర పౌర విమానయ శాఖామంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడులను శ్రీనివాస వర్మ, పివిఎన్ మాధవ్, సత్య కుమార్ యాదవ్ కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఏపీలోని పలు స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్పు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఈ సందరరేగా వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ కథా రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్‌ను కలిశారు. మొత్తం మీద ఉదయం నుండి సాయంత్రం వరకు ఏపీ బీజేపీ నేతలు కేంద్రమంత్రులతో వరుస బేటీలు అయ్యారు.

## గుండె పోటుతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

మొదటిపేజి తరువాయి

ధ్రువీకరించారు. మృతుని తండ్రి కూడా మూడేళ్ల క్రితం గుండెపోటుతో మరణించాడు. అవివాహితులైన సాయిబాబాకు తల్లి, సోదరుడు ఉన్నారు.సాయిబాబా మృతికి ఎంపీడీవో నాసరు రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు వీకే వీరభద్రరావు,ఏపీడి సుజాత, ఏపీవో శ్రీనివాస్, రంగనాయకులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఏలూరుకి చంటి - 'పశ్చిమ'కి రామరాజు

మొదటిపేజి తరువాయి

పాటు జిల్లా వ్యాప్తంగా పార్టీ నేతలుఅలాగే ఎమ్మెల్యే చంటికి శుభాకాంక్షలు తెలియచేసారు.పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడిగా మంతెన రామరాజుని ఖరారు చేశారు. ఇంతకుముందు కూడాఈజిల్లాకురామరాజు అధ్యక్షుడిగా కొనగుతున్నారు. ఈ జిల్లాలో క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ భావించింది.

అందుకే పార్టీలో కోళ్ల నాగేశ్వరావు, మింటే పార్ధ సారధి వంటి వారు పోటీ పడినా రామరాజు వైపే మొగ్గు చూపారు. మిగితా నేతలు కూడా ఈ విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారు. దీనితోతాజానిర్ణయంతో రామరాజుని అభినందనలుతో ముంచేత్తారు.

## సత్ఫలితాలు ఇస్తున్న వ్యక్తిత్వ వికాస తరగతులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** స్వచ్ఛంద సంస్థ ,మానవత ,భీమడోలు శాఖ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస తరగతులు ఫలితాలను ఇస్తున్నాయని సంస్థ జిల్లా డైరెక్టర్ రామిశెట్టి గంగాధర రావు తెలిపారు.గుండుగొలను గ్రామంలోని వివిధ ఉన్నత పాఠశాలలో మానవత ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు.రిసోర్స్ పర్సన్లుగా ఏలూరు యూనిట్ సభ్యులు దుర్గ, సుకన్యతో పాటు సదరు విభాగం జిల్లా డైరెక్టర్ ఉమామహేశ్వరరావు విద్యార్థులకు పరీక్షలను ఎదుర్కోవాల్సిన విధానాలు గురించి వివరించారు.దిశ,దశ నిర్దేశం చేశారు.

అనంతరం పాఠశాల వారీగా పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న వారిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు మానవత సంస్థ తరపున ప్రోత్సాహకాలను అందజేశారు. పాఠశాలలకు పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రతినిధి గోనుగుంట రమణ శంకర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు కనీస పెన్షన్ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం



ఏలూరు,మేజర్ న్యూస్ : 5 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీగా ప్రజాసేవ చేసిన వ్యక్తులకు వేలాది రూపాయలు పెన్షన్ ఇస్తూ, 35 సంవత్సరాలు పైబడి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగస్తులకు కనీస పెన్షన్ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆరోపించారు. స్థానిక కోట దెబ్బ ఎస్ ఆర్ వన్ వద్ద ఏఐటీయూసీ అనుబంధ దిజోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందరరేగా జాతీయ పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పెన్సనర్ల పతాకాన్ని ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఆవిష్కరించారు. భారతదేశంలో పెన్షన్ పథకం ను తీసుకొచ్చిన వారి ఫోటోలకు పోలా వెంకట భాస్కరరావు, మధ్యాహ్నపు దుర్గారావు, పీవీ రమణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా బండి వెంకటేశ్వరరావు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు,పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత ప్రభుత్వ సర్వీసులలో ఎవరు జాయిన్ అయినా వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం ఉద్యోగస్తులకు నష్టం కలగజేస్తుందని వారు పేర్కొన్నారు. యూనియన్ కోశాధికారి బినారాయణరావు,జాతీయ పెన్షన్ దినోత్సవ కార్యక్రమంలో పెన్షనర్లు బి పెద్దిరాజు, సిహెచ్ హరినాథ్, ప్రసాద్‌లతో పాటు ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్ యూనియన్ నాయకులు నారా శ్రీను,డి వెంకటేశ్వరరావు, ఎస్ఎంవి సుబ్బారావు, షాన్, లావేటి రవి బి కే ఎం యు నాయకులు పొట్టేలు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజును రక్షించిన వ్యక్తి ఫజలుల్లా ఖాన్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజుకు చాలా ఎక్కువగా సహకరించి, బ్రిటిష్ వారి నుండి రామరాజును రక్షించిన వ్యక్తి ఫజలుల్లా ఖాన్ అని జంగారెడ్డిగూడెం ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్,షేక్ మదీనా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం స్థానిక సూర్య కిరణ్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ రచయిత, చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్ షేక్ మదీనా"పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లవరపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా,పుస్తక ఆవిష్కర్తగా ఎలక్ట్రికల్ ఈఈ అహ్మద్ ఖాన్ పాల్గొని,ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా ఇప్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, మర్రి వెంకటేశ్వరరావు, మహమ్మద్ అబ్దుల్ నబీ పాల్గొని పుస్తకం విశిష్టత, రచయిత నజీర్ అహ్మద్ కవిత్వం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు నంబూరి రామచంద్ర రాజు, షేక్ ముస్తఫా,షేక్ బాజీ (టిప్ టాప్), తూటికుంట దుర్గారావు, షేక్ ఇస్మాయిల్, పొదిలి ఉమా ఫణీశ్వర రావు, పాతూరి అంబేద్కర్, ఫైన్ రఫీ షాజహాన్ అన్వర్ ఏడుకొండలు అబ్దుల్ షహీన్ తదితరులు పాల్గొన్నారు.

# టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర కోనసీమ చాప్టర్ నూతన కార్యవర్గం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర కోనసీమ చాప్టర్ 2026 28 సంవత్సరంనకు జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా రాజమండ్రికి చెందిన పెదమల్లు మంగేష్ కుమార్, కార్యదర్శిగా కారుమూరి సర్వేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ఇమ్మంది బాల భాస్కర్ ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షులు కె.విజయ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మంగేష్ కుమార్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు భాగాలుగావిభజింప బడిందని తెలిపారు.

కోనసీమ చాప్టర్‌లో ఏలూరు,పశ్చిమ గోదావరి ,తూర్పు గోదావరి, కాకినాడ,డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జిల్లాలు ఉంటాయని అన్నారు. ఉపాధ్యక్షులు అప్పలరాజు, శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యవర్గ ప్రమాణ స్వీకారం త్వరలోనే రాజమహేంద్రవరంలో జరుగుతుందని అధ్యక్షులు మంగేష్ కుమార్ తెలిపారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎంఈఓ మాసగిరి



చాట్రాయి,మేజర్ న్యూస్:- ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి -1 మాసగిరి శ్రీనివాసరావు సూచించారు.బుధవారం పోతనపల్లి ఎస్ఎల్టి స్కూలును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరరేగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్‌టి) కార్యక్రమ పనితీరును విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఎల్ టి కార్యక్రమంలో భాగంగా 75 రోజులపాటు మధ్యాహ్నం 1 గంట నుండి 3.30 గంటల వరకు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితం పాఠ్యాంశాలు బోధించాలన్నారు. నెలరోజుల తర్వాత బోధించిన అంశాలపై పరీక్ష నిర్వహించి విద్యార్థులు సాధించిన ప్రగతిని, సామర్థ్యాన్ని తెలుసు కోవాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోధన చేయాలని ఎంఈఓ శ్రీనివాసరావు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారావతు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొప్పర్రులో సీతారామ స్వామికి అభిషేకం



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయంలో ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం అభిషేకాలు నిర్వహించారు. డోలు సన్నాయితో పురోహితులుతీర్థం బింది తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి గణేశ్వరరావుతో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ప్రతిభ వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్లు



**భీమడోలు,మేజర్ న్యూస్** : విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు సహకరిస్తాయని, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాసరావు తెలిపారు. భీమడోలు హై స్కూల్ వేదికగా మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జి.శేష పద్మజ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాల్గొన్నారు. ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 25 అంశాలపై ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఉత్తమ అంశాల ఎంపికకు పరిశీలకులుగా శ్రీ మాధురి జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు వ్యవహరించారు.ఎంపిక చేసిన ఏడు అంశాలతో కూడిన ప్రదర్శనలను జిల్లాస్థాయి పోటీకి పంపనున్నట్లు, మండల విద్యాధికారి తెలిపారు. జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపికైన ఏడు అంశాలలో గుండుగొలను చెందిన జోత్స్న,కురెళ్ళ గూడెంకు చెందిన తనూజ, పూళ్ళకు చెందిన సాహిత్య, గుండుగొలను చెందిన రోహిత్, భీమడోలు కు చెందిన బాల ఆదిత్య, ఎం ఎం పురం గ్రామానికి చెందిన రేవతి, నీటి యాజమాన్యం, సంరక్షణ అంశంపై పొలసానిపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం(బాలికలు) పాఠశాలకు చెందిన పి. లాస్య, దుర్గా మహేశ్వరి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని భీమడోలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పద్మజ తగు రీతిలో ప్రోత్సాహక బహుమతులను అందించి, అభినందించారు.

# గుండుగొలను గ్రామాభివృద్ధికి ఇచ్చిన హామీలు యుబిఐ అమలు చేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్** : స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య జన్మస్థలమైన గుండుగొలను గ్రామ అభివృద్ధికి, అప్పట్లో హామీలు ఇచ్చిన ఆంధ్రా బ్యాంక్ కేంద్ర యాజమాన్యం, ప్రస్తుతం దానిని విలీనం చేసుకున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాటిని అమలు చేయాలని, గుండుగొలను గ్రామానికి చెందిన భోగరాజు పట్టాభి సీతా రామయ్య అభ్యుదయ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి మామిళ్ళపల్లి కాళీ బాబు, బి ఎన్ వి కోటేశ్వరరావు కోరారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము కొనసాగుతున్న ఆనవాయితీలో భాగంగా భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి ,వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వింధ్యవాసిని చెరువుగట్టుపై వారు ఏర్పాటు చేసిన భోగరాజు పట్టాభి సీతారామయ్య విగ్రహానికి తగు రీతిలో సత్కారము, నివాళులు సమర్పించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో అప్పటి ఆంధ్రా బ్యాంకు, ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక శాఖలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు. వారు హామీలు అమలు విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తెస్తామని మరొకమారు హామీ ఇస్తున్నారు. ఈ క్రమంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఆయన ఆశయాలు నేటి తరానికి సైతం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ మాజీ అధ్యక్షులు వగ్వాల భాస్కరరావు, గుండుగొలను యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు పలువురు కూటమికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేయాలి

**– 195 మందికి 5జి స్మార్ట్ ఫోన్లు అందించిన ఎమ్మెల్యే బడేటి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి మరింత మంచిపేరు తీసుకొచ్చే విధంగా అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. దానిలో భాగంగా వారు మరింత మెరుగైన పనితీరు చూపాలనే అభిలాషతోనే 5జి స్మార్ట్‌ఫోన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 5జీ స్మార్ట్‌ఫోన్లను ఎమ్మెల్యే చంటి అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పరిధిలోని 195 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం కార్యదక్షతకు ఇది నిదర్శనమని, వ్యవస్థల్లో మెరుగైన పనితీరు కోసం అవసరమైన అధునాతన విధనాలను అందుబాటులో తీసుకొస్తున్నామన్నారు. త్వరలోనే అంగన్‌వాడీల కష్టానికి తగిన గుర్తింపునిచ్చే విధంగా వేతనపెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్న ఆయన ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకుని, సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏలూరు సిడిపివో ఎ. పద్మావతి, సూపర్‌వైజర్లు బి.మంగ,కె.సత్యనారాయణమ్మ,టి.జోషి, ఎమ్. మీనాక్షి, రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన ఉండి ప్రెస్ క్లబ్ సభ్యులు



**ఉండి,మేజర్ న్యూస్:** డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామక ృష?ంరాజు ఆశీస్సులతో ఎన్నిక కాబడిన ఉండి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు ఈతకోట యాకోబు రాజు, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు పూలబొకే అందజేయడం జరిగింది. ఈ సందరరేగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఉండి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు కష్టపడి పనిచేయాలని క్లబ్బు సభ్యులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా వార్తా కథనాలను వ్రాయాలని ప్రజా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకురావాలని తద్వారా ఉండి ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు ఉండాలని ఆయన అన్నారు. ఉండి ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి తాను పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యాకోబు రాజు,ప్రధాన కార్యదర్శి ఆకుల సతీష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బురిడీ సురేష్ బాబు, మాజీ కార్యదర్శి కొక్కిరిగడ్డ ఇశ్రాయేలు బాబు, క్లబ్ సభ్యులు తాడి వెంకటరమణ, గడి నరేంద్ర,కోనాల యేసు, మునుకోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎన్ కళాశాలలో సైన్స్ ఫెయిర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక వై.ఎన్. కళాశాలలో నరసాపురం మండలం,పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మండల స్థాయి సైన్స్ ఫేర్ బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ విప్,నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందరరేగా ఎమ్మెల్యే నాయకర్ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ విజ్ఞాన ప్రదర్శనలనుపరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. శాస్త్రీయ ఆలోచన, నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దాలనిఅన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోసృజనాత్మకతను,పరిశోధనాదృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యాధికారి (ఎంఈఓ) పి పుష్పరాజ్యం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తండ్రి పేరుతో ఆర్ ఆర్ పౌండేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ

**– కాపు సంక్షేమ సంఘం కె9 సభ్యుడు వంకాయల పండు వితరణ**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** దివంగత వంకాయల రామారావు 16 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఆర్ ఆర్ పౌండషన్ అధినేత వంకాయల పండు మెట్ట ప్రాంతంలోని తొమ్మిది నిరుపేద కుటుంబాలకు ఏడాదికి సరి పడే విధంగా యాభై 25 కిలోల నాణ్యమైన బియ్యం బస్తాలు అందించారు. బుధవారం ఇక్కడి సుబ్బారెడ్డి కాలనీ లోని ప్రతిభా స్కూల్ వద్దనున్న గ్రీన్ వేకన్స ట్ర క్షన్స్ అండ్ ఇంటీరియర్ సంస్థ కార్యా లయంలో పేదలకు బియ్యం అందించారు. కుటుంబాన్ని బట్టి ఎంతమంది ఉంటే ఎంతమందికి సంవత్సర కాలానికి సరిపడా ఆహారం అందించాలని బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కాపు సంక్షేమ సంఘం కె9 ఆధ్వర్యంలో కష్టమొస్తే కాపు కాస్తాం అనే నినాదాన్ని అమలు చేస్తూకె 9సభ్యుడు పండు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు కె9 అధ్యక్ష కార్యదర్సులు తొమ్మిదేళ్ల శ్రీనివాస్,శీలం కృష్ణం రాజు తెలిపారు. పండు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా తమ తన తండ్రి పేరు మీద నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కనీసం వంద మంది పేదలకు ఈ విధంగా బియ్యం అందించాలానే ఆశయం తో ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమం లో జెడ్ పిటిసి మెంబర్ పోల్నాటి బాబ్జి,సిటీ కేబుల్ ఎండిపి శ్రీనివాస్, న్యాయవాది అచ్యుతశ్రీనివాస్,కె 9 గౌరవ అధ్యక్షుడు దాకారపు కృష్ణ సంస్థ ప్రతి నిధులు కటారి వాసు,పి మోహన్,రాఘవ రాజుఅది విష్ణు,పారేపల్లి నగేష్,ప్రగఢ కిరణ్,గణిత ఆనంద ప్రసాద్,పారేపల్లి పవన్, సింగవరపు లక్ష్మి,ఉద్దండం ఏసుబాబు, కె ఎస్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

– లయన్స్ క్లబ్ నేతల అభినందన –కాగా తండ్రి జ్ఞాప కార్ధం సేవా కార్యక్రమాలు చేస్తున్న వంకాయల పండును స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులుకలిసి అభినందించారు. అధ్యక్షుడు దాసరి శేషు సభ్యులు నాగేశ్వరావు,అట్లూరి సురేష్,పండు పాల్గొన్నారు.

## స్విమ్మర్‌గా కార్తీక్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన బుడిగిన రవి వీర వెంకట భవాని కార్తీక్ స్విమ్మింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ వంతుడిగా గుర్తింపు పొందాలని జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ నిర్వాహకులు ఆశీస్సులు అందించారు. స్థానిక సాయి బాలాజీ టౌన్ షిప్ లో కార్తీక్ తండ్రి ప్రముఖ న్యాయవాది బుడిగిన నాగేంద్ర కుమార్ స్వగ్రామం వద్ద కార్తీక్ ను లయన్స్ క్లబ్ వారు ఇంటర్నేషనల్ పారా స్విమ్మింగ్ గా ఏషియన్ యూత్ పారా గేమ్స్ 2025లో దుబాయిలో ఈనెల ఏడు నుండి 14 వరకు జరుగుతున్న పోటీలలో మూడు గోల్డ్ మెడల్స్, మూడు సిల్వర్ మెడల్స్, సాధించి ఇండియాకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ దాసరి శేషు కుమార్, మద్దిపాటి నాగేశ్వరరావు, కన్నాం హనుమంతురావు, కాకర్ల వీరభద్రరావు, అల్లూరి సురేష్,కొండపల్లి పండు,సత్తార్ సత్యవతి, తదితరులుకార్తీక్‌ను అభినందించి,సన్మానించారు.

## 23 మందికి రూ.13 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం సుమారు రూ.13 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ చే 23 చెక్కులు మండల అధ్యక్షులు ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ పార్టీల కతీతంగా చేస్తున్న సేవలు నియోజకవర్గ ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు మూడు కోట్ల 80 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను నియోజకవర్గ ప్రజలకు అందించి ప్రజలను ఆదుకోవడంతో పాటుగా నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండలం జనసేన పుల్లా బాబి,చాపల రమేష్, వైబోయిన వెంకట రామయ్య, వాడపల్లి సుబ్బరాజు, కిలపర్తి వెంకట్రావు, పాలూరి వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అంటే వైద్య విద్యను అమ్ముకోవడమే



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేయడం అంటే వైద్య విద్యను అమ్మేసుకోవడమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఈ నెల 18న మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఏలూరు జిల్లాలో సీపీఐ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. పేద ప్రజలకు వైద్యం,వైద్య విద్య దూరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈనెల18న సిపిఐ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే శివ పుట్టినరోజు వేడుకలు




**ఉండి,మేజర్ న్యూస్:** శివ స్వచ్ఛంధ సేవా సంస్థ అధినేత మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) పుట్టినరోజు వేడుకలు ఉండిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. రవిబాబు ఆధ్వర్యంలో రిజిస్టర్ ఆఫీస్ సెంటర్లో శివ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన అభిమానులు కలవపూడి శివకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు నిరుపేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ శివ స్వఛ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలకు వైద్య సేవలను అందించడంతోపాటు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. పది సంవత్సరాలు పాటు ఉండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన శివ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో నడిపారని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం రాక ముందే శివ స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా ఎన్నో వైద్య సేవలు అందించి అనేక మంది అభాగ్యులకు వైద్యం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శివ అభిమానులు సురగాని శ్రీరామ దత్త,పరిమి కాశీ విశ్వనాథం,జామి అంజిబాబు, కైలే రాజు,అల్లూరి లక్ష్మీపతి రాజు, కొండవీటి సాలెం రాజు,బల్ల కాశీ,అల్లూరి రమేష్ రాజు,రావాడ జయ,పృథ్వి, సుంకర నాగ పృథ్వి తదితరులు మాట్లాడారు.

# ఫిబ్రవరి 26న రాష్ట్రస్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక సెయింట్ థరీసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో నాయకులను ప్రోత్సహించేందుకు రూపొందించబడిన రాష్ట్రస్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్ ఇన్నొమాన్ 26 ఫిబ్రవరి 5,గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో బిజ్ క్వెస్ట్,హెచ్ ఆర్ మైండ్స్,మానిటరీ మాస్టరీ,అప్ సైకిల్ చాలెంజ్ వంటి అధికారిక పోటీలతోపాటు టర్మ్ మానియా, ఇగ్నైట్ ద స్టేజ్, మిస్టర్ అండ్ మిస్ ఇన్నొమాన్ వంటి పోటీలు నిర్వహించబడనున్నాయి. నమోదు కోసం పత్రికలోని క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి స్కాన్ చేయవచ్చు. వివరాలకై ఏ ఇన్నొమాన్ 2026 సోషల్ మీడియా హ్యాండిల్‌ను అనుసరించవచ్చు. సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఎర్నెస్టైన్ ఫెర్నాన్ దేస్, ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ పి మెర్సీ, ఆధ్వర్యంలోని నిర్వహణ కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తోంది. ఉప ప్రధానాచార్యులు డాక్టర్ సునీలరాణి, వివిధ విభాగాధిపతులు కార్యక్రమ వివరాలతో కూడిన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి పి విజయలక్ష్మి, విద్యార్థులు కార్యక్రమ వివరాలను పోటీల ప్రత్యేకతలను తెలియజేశారు.

# అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు కార్యాలయంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం,కామవరపుకోట క్లస్టర్ పరిధిలో పనిచేయుచున్న 298 మంది టీచర్లకు శాసనసభ్యులు చే 298 సాంసంగ్ 5జి మొబైల్ ఫోన్స్ అందించడం జరిగింది.

ఈసందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇంకా సమర్ధవంతంగా పనిచేసి డిపార్ట్మెంట్‌కు ,నియోజకవర్గానికి మంచి పేరు, ప్రఖ్యాతలుతీసుకురావాలని తెలియజే శారు, ఇప్పటివరకు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం కిందతొలి ప్రసవానికి రు. 5వేలు2వ ప్రసవం ఆడబిడ్డ అయితే రు. 6వేలు వారిఖాతాలో జమ చేయడం జరిగిందని,

29 మినీ అంగన్వాడీలకు పదోన్నతి పొందినయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓలు అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల లోపు పుట్టిన పాపకు అరుదైన చికిత్స




జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: ఒక నెల పూర్తయిన పాపకు అరుదైన చికిత్స నిర్వహించిన త్రినేత్ర హాస్పటల్. ఎం.డి చావల నాగేంద్రబాబు బుధవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం త్రినేత్ర హాస్పటల్లో నెల రోజుల క్రితం నల్లజర్ల మండలం సుభద్రపాలెంనకు చెందిన బిరుదు గద్ద మౌనిక రాజ దంపతుల వారి బిడ్డను గత నెల 19న తీవ్రమైన శ్వాస తీసుకోకపోవడంతో చాలా ఇబ్బందులు పడటం చూశారు. ఊపిరితిత్తుల నెమ్ముతో చాలా విషమ పరిస్థితుల్లో హాస్పిటల్‌కు వచ్చారు. ఆ పాప పరిస్థితి చాలా విషమంగా ఉండడంతో 12 రోజులపాటు ఐసియులో వెంటిలేటర్ సహాయం అందించమని తెలిపారు. వైద్యులు క్రమమైన చికిత్స ప్రత్యేక సంరక్షణలో చిన్నారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడిందన్నారు. డాక్టర్ చవల నాగేంద్రబాబు, డాక్టర్ మేఘనా సాయి పర్యవేక్షణలో వైద్యులు,నర్సింగ్ సిబ్బంది 24 గంటలు శ్రద్ధగా చికిత్స అందించారు. సకాలంలో చేసిన వైద్యం నిరంతర పర్యవేక్షణ,ప్రత్యేక సంరక్షణతో పూర్తిగా కోలుకునే దిశగా పురోగతి సాధించింది అని తెలిపారు. సుమారు ఒక నెల రోజులు ఐసీయూలో చికిత్స పొందిన తర్వాత చిన్నారి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండడంతో బుధవారం డిశ్చార్జ్ చేయటం జరిగిందని తెలిపారు. ఈచిన్నారి చికిత్స సమయంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రభుత్వ సహాయంతో ఆర్థిక సహాయం అందించారని ఈ సహాయంతో చిన్నారికి ఎలాంటి అంతరాయం కలగకుండా పూర్తిస్థాయి వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. వైద్యుల కృషి ప్రత్యేక సంరక్షణ ప్రభుత్వ సహకారం వలన ఈ చిన్నారి ప్రాణాలను రక్షించ గలిగానందుకు ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. తన చిన్నారి ప్రాణ స్థితిలో వచ్చిన త్రినేత్ర హాస్పిటల్ ఎండి డాక్టర్ నాగేంద్ర బాబుకు, డాక్టర్ మేఘనా సాయిలకు బిరుదు గద్ద మౌనిక ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన సిద్ధాంతాలపట్ల నిబద్ధత ముఖ్యం

**– వైసిపి నుండి పలువురు పార్టీలో చేరిక : ఎమ్మెల్యే బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జనసేన రాజకీయ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉన్నవారే పార్టీలో పని చేయాలని, తాత్కాలిక ప్రయోజనాల ను ఆశించవద్దని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం మెట్ట ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బహుజన పేట అంబేద్కర్ యూత్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 60 మంది జనసేన నాయకుడు పైబోయిన వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉందా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తున్నామని, అభివ ృద్ధి, సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా 'నెక్కలపు'



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా నూజివీడు నియోజకవర్గం నుంచి చాట్రాయి మండలానికి చెందిన నెక్కలపు వెంకటేశ్వర రావుని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నెక్కలపు మాట్లా డుతూ రెండు దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన తనను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు పదవి అందించినందుకు పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ పార్టీ నియమాలను పాటిస్తానని నెక్కలపు పేర్కొన్నారు. ముఖ్యంగా బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట రాంప్రసాద్‌కు నెక్కలపు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీస్తు బోధనలు శిరోధార్యం : విప్ నాయకర్




**నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవాళి పాప పరిహారార్థం ఏసుక్రీస్తు సిలువలో మరణించారని, ఆయన చూపించిన ప్రేమ, దయ, ఎదుటివారికి సహాయపడటం లాంటి విషయాలను శిరోధార్యంగా భావించాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం బస్ స్టాండ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ,శాంతి, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని సందేశం ఇచ్చారు. క్రిస్మస్ పండుగ మానవ విలువలను, పరస్పర సోదరభావాన్ని పెంపొందించే పండుగ అని అన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ఈ పండుగ నిర్వహిస్తారని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్బన్న,సిబ్బంది,నియోజకవర్గానికి చెందిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, జనసైనికులు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో భద్రాద్రి చనుబండలో ధనుర్మాస కార్యక్రమాలు





చాట్రాయి, మేజర్ న్యూస్ :– రెండో భద్రాద్రిగా పేరొందిన మండలంలోని చనుబండ శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం నందు ధనుర్మాస కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నుండి జనవరి 15వ తేదీ వరకు శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి వారి ఆలయం నందు నిత్య పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తముగా నిర్వహించబడునన్నారు. ధనుర్మాస కాలమునందు ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు ప్రాతః కాలార్చన, పుష్పాలంకరణ సేవ, తిరుప్పావై పాసుర పఠనం చేయడం జరుగుతుం దన్నారు. ఈ నెల 29వ తేదీ స్వామి వారి కోనేరులో అత్యంత వైభవోపే తంగా తెప్పోత్సవ కార్యక్రమం జరిపించబడునన్నారు. 30వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం,స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ధర్మకర్త తెలిపారు. జనవరి 15వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల నుండి గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణం వేద మంత్రములు మంగళ వాయిద్యాలు నడుమ నేత్రపర్వంగా నిర్వహించబడునని వంశం పారంపర్య ధర్మకర్త చెన్నకేశవరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు ఎస్ఎస్సి మోడల్ పేపర్లు అందజేత



చాట్రాయి, మేజర్ న్యూస్ : మండలంలోని పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు మరిడి వెంకటేశ్వరరావు (చిట్టిబాబు), యుటిఎఫ్ ప్రచురించిన ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ బుక్లెట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అందరూ 100శాతం ఫలితాలు సాధించి, మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు, మాట్లాడుతూ చిట్టిబాబు పాఠశాల అభివృద్ధి కోసం చేసే సహాయ సహకారాలను వివరించారు . ప్రభుత్వం అమలు పరుస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ప్రతిరోజు ఒక సబ్జెక్ట్ లో పరీక్ష నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలు కోసం ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులందరి చేత 100శాతం పాసవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు, చాట్రాయి మండల యుటిఎఫ్ నాయకులు బి చంటి, సిహెచ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజానికి చేస్తోన్న సేవలు భేష్



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: గవర్నమెంట్ ఉద్యోగులు పదవీ విరమణ కాలంలో ప్రభుత్వం పరిపాలనలో ఎంతో సేవలందించారని,ప్రస్తుతం వారు సమాజానికి చేస్తున్న సేవలు కొనియాడదగినవని పలువురు వక్తలు పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం ఏపీఎస్ జిఆర్ఇఏ,శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం ఘనంగా జరిగింది. సమావేశంకు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కెఆర్ఎస్ కృష్ణ ప్రసాద్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి గవరయ్య, ఎంఈవోలు బుద్ధుల రాముడు,జి రాములు,ఏటిఓ చంద్రయ్య తరపున రమేష్, రామచంద్ర మ్యాక్ సొసైటీ ఏఓ రమేష్ తదితరులు ప్రసంగించారు. శక్రటరీ కే నాగేశ్వరరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. కే వీరాస్వామి ట్రెజరర్ త్రినాధ రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం 10 మంది విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.

# స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా పాలకొల్లు

– మంత్రి నిమ్మల రామానాయుడు కృషి : ఆర్డిఓ దాసి రాజు వెల్లడి



పాలకొల్లు, మేజర్ న్యూస్ : ఫస్ట్ గ్రేడ్ గా ఉన్న పాలకొల్లు మున్సిపాలిటీ ఇక నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ అయిందని నరసాపురం ఆర్డీవో దాసి రాజు చెప్పారు. ఆయన మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు కృషితో స్పెషల్ గ్రేడ్ పొందిందని చెప్పారు. ఇందుకు సహకరించిన సిఎం చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకొల్లు ప్రజలకు ఇది సువర్ణయుగం అన్నారు. మంత్రి నిమ్మల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు తీసుకుని రావడానికి అవకాశం ఉంటుందన్నారు. పాలకొల్లు వంద సంవత్సరాలు క్రిందటే మున్సిపాలిటీగా అవతరించిందని దీని తర్వాత మున్సిపాలిటీలుగా అవతరించిన ఎన్నో మున్సిపాలిటీలు స్పెషల్ గ్రేడ్లుగా అప్గ్రేడ్ అయ్యాయని చెప్పారు. 1965లో ఫస్ట్ క్లాస్ మున్సిపాలిటీగా ఉన్న పాలకొల్లు 60 సంవత్సరాల తర్వాత స్పెషల్ గ్రేట్గా అప్ గ్రేట్ అయిందన్నారు. దీంతో పాలకొల్లు రూపురేఖలు త్వరలో మారుతాయి అన్నారు. 2014 –2019 మధ్య నిమ్మల రామానాయుడు పాలకొల్లు రూపురేఖలు మార్చారని మరల స్పెషల్ గ్రేడ్ వల్ల అటువంటి అవకాశం మంత్రికి కలుగుతుందన్నారు. ఇప్పటికే మంత్రి నిమ్మల కృషితో అబ్దుల్ కలాం పార్కు,చంద్రబాబు పార్కు ఆహ్లాదం తీర్చిదిద్దారని, ఎన్టీఆర్ కళాక్షేత్రం హైదరాబాద్, విశాఖ ల వలే ప్రఖ్యాతి చెందుతుందన్నారు. పాలకొల్లు కళాకారులకు నిలయంగా ఉందని అటువంటి మున్సిపాలిటీ త్వరలోనే మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,మున్సిపల్ కమిషనర్ విజయ సారధి కూటమి నేతలు మాట్లాడారు.

## బాల్య వివాహాల నిరోధ చట్టాలపై అవగాహన



ఏలూరు,మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు 100రోజుల పాటు నిర్వహించే బాల్య వివాహాల నిరోధ చట్టాలపై అవగాహన సదస్సుల నిర్వహణ నిమిత్తం ఏలూరు పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ లను గ్రామాలకు పంపి విచారణ జరిపి,అవసరమైన పౌరులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం భాగంగా పారా లీగల్ వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ బాల్య వివాహాల దురాచారాన్ని అరికట్టడానికి సమిష్టిగా అధికారులందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ బాల్య వివాహాల సమాచారం తెలుసుకున్నవారు 1098 లేదా 15200లకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాలను అరికట్టడంలో అధికారులకు తోడ్పడాలని సూచించారు, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతారమని తెలియజేశారు.

## ఇన్ చార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన కె.ధనుంజయరావు





తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : వెంకటరామన్నగూడెంలోని డా.వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం ఇన్ చార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన కట్టుపల్లి ధనుంజయరావు ని ఆయన కార్యాలయంలో వర్సిటీ లో ఏకగ్రీవంగా ఎన్నికోబడిన బోధనేతర ఉద్యోగసంఘం నాయకులు అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ ఎస్.శివ శంకర్, కోశాధికారి, నిరీక్షణ రాజ్, రామ చంద్రరెడ్డి, హనుమంతు, కెవీకె సిబ్బంది, అవుట్సోర్సింగ్ స్టాఫ్, టైమ్ స్కేలు వర్కర్స్ తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వీసీకి ఘన స్వాగతం పలికారు. ధనుంజయ రావు మాట్లాడుతూ ఆయనకి ఎంతో సంతోషంగా ఉందని, తన పట్ల మరింత బాధ్యత పెరిగినట్టు వివరించారు.

## విద్యార్థి దశ నుండే వ్యవసాయం పట్ల అవగాహన ఉండాలి



భీమడోలు,మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుండే విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని,మండల వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 7,8,9వ తరగతి విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్–2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ, వ్యవసాయం పట్ల ఆసక్తిగల విద్యార్థులు మట్టి నమూనాల సేకరణ, ఆవశ్యకత గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఇదే క్రమంలో మట్టి నమూనాల సేకరణ ద్వారా ప్రయోగాల నిర్వహణ, నేలనమూనాల విశ్లేషణ,నేలలో జీవవైవిధ్యాన్ని అన్వేషించుట,ఆచరణాత్మక కార్యక్రమాలను రూపొందించుట పట్ల అవగాహన పెంచుకోవచ్చునని సూచించారు.

# బాల్య వివాహాలతో వ్యక్తిగత అభివృద్ధికే కాక సమాజ,దేశానికి నష్టం






ఏలూరు,మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం బుధవారం సెయింట్ ఆన్స్ కాలేజీ నందు విద్యార్థులకు "బాల్య వివాహాల నిరోధం చట్టంపై" అవగాహన సదస్సు నిర్వహించినట్లుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం 100 రోజులపాటు నిర్వహించాలని జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశించా యని, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. మైనర్ బాలబాలికులు అనగా 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహము జరిపిన,వారు మానసికంగా శారీరకంగా పరిపక్వత ఉండదని,వారి విద్యాభ్యాసము మధ్యలోను ఆపివేయవలసి వస్తుందని, ఇది వారి వ్యక్తిగత అభివృద్ధికే కాక సమాజ, దేశ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని కావున బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని,విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరులకు కూడా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కలిగించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఆర్ట్స్ విభాగం హెచ్ ఓ డి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళల ఎక్స్ పో పై ఆర్డీవో సమీక్ష





నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ : ఈనెల 20 నుండి 24 వరకు కేంద్ర హస్త కళల శాఖ ఆధ్వర్యంలో రుస్తుం బాధలోని ఐఎలిటిసిలో నిర్వహించే హస్తకళల ఎక్స్‌పోపై ఆర్డీవో దాసిరాజు ఆధ్వర్యం లో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్త కళల ప్రదర్శనతో పాటు అమ్మకాలు జరుగుతాయని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి బాసాపరమైన ఇబ్బందులు చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశంలో చర్చించారు.హస్తకళల శాఖ దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు, ఐఎలిటిసి కన్వీనర్ కలువుకొలనునాగ తులసీరావ్ గతంలో నిర్వహించిన ఎక్స్‌లో తీసుకున్న చర్యలను వివరించారు.

ఈ సమావేశంలో డీఎస్పీ జి.శ్రీవేద,ఆల్ ఇండియా క్రోచెట్ లేస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.వీర స్వామి,డిప్యూటీ డైరెక్టర్ రాజేష్ సింగ్,తాసిల్దార్ ఐవిఐ సత్యనారాయణ, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యాదగిరి, రూరల్ ఎస్సై వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై పోలీసులకు ఆర్డీవో సూచనలు ఇచ్చారు.

# 19న జంగారెడ్డిగూడెంలో మహా వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : కర్పూరం గుప్తా వైద్య సేవా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక ఎం బి సోషల్ క్లబ్ ఆవరణలో మహా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆర్గనైజర్ కర్పూరం గుప్తా (నాని) బుధవారం మీడియాకు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఆర్ఆర్ మల్టీ స్పెషాలిటీ మన హాస్పటల్ వారిచే జనరల్ , జీవిఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రాజమండ్రి, పల్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వారిచే పలు వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి,మందులు ఇస్తారని తెలిపారు. రాజమండ్రి ప్రముఖులు జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా విచ్చేయు చున్నారని,స్థానిక ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ వైద్య సేవ విభాగంను ప్రజలు వినియోగించుకొని ఆరోగ్యవం తులు కావాలని కర్పూరం నాని తెలిపారు. వివరాలకు 961414222 ,98483 98 953ను సంప్రదించాలని ఆయన కోరారు.

# సిఎం కలెక్టర్ల సదస్సును వీక్షించిన జేసి,జిల్లా అధికారులు





భీమవరం,మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ నుండి ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహిస్తున్న రెండు రోజులు కలెక్టర్ కాన్ఫరెన్స్ తొలి రోజు బుధవారం భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని వర్చువల్‌గా తిలకించి ముఖ్యమంత్రి ఆదేశాలను నోట్ చేసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,డి ఆర్ డి ఎ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, సిపిఓ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డీఎస్ఓ ఎన్.సరోజ, డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో పలువురికి సత్కారాలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం పలువురు విశ్రాంత ఉద్యోగులకు సమాజ సేవకులకు స్థానిక పెన్షనర్స్ సంఘంఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు వంగా నరసింహారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారథి,సబ్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా సమాజానికి విశిష్ట సేవలు అందించిన విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి కేశిరాజు నరసింహారావును వారి నివాసం వద్ద సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను, ఫలాలను అందజే శారు. అదేవిధంగా విశ్రాంత ఉపాధ్యాయులు కంభంపాటి కామేశ్వరరావు, కొట్టి భాస్కరరావు, నందుల రమణి, మండెల శ్రీరామమూర్తి, గుణ్ణం వీరాస్వామి, ఇళ్ల విష్ణుమూర్తి, ఎస్వి పాదేశ్వరి తదితరులతో పాటు ముఖ్య అతిథులుగా హాజరైన కమీషనర్ విజయసారథి, ఎస్టివో శ్రీనివాసరావులను సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వంగా నరసింహారావు, ప్రతాపరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నందుల సీతారామారావు, కలిదిండి వెంకటపతి వర్మ, దాట్ల రామకృష్ణంరాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు ఆసుపత్రి సిబ్బందికి సంజాయిషీ నోటీసులు

ఏలూరు,మేజర్ న్యూస్ : కైకలూరు సామాజిక ఆసుపత్రిని బుధవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి(డిసిహెచ్ఎస్) డా. పాల్ సతీష్ కుమార్ తెలిపారు.

ఈ తనిఖీ నందు గైర్హాజరు అయినటువంటి సిబ్బందికి సంజాయిషీ నోటీసులు ఇచ్చి వారి మీద తదుపరి చర్యలు తీసుకోనబడునని ఆయన తెలిపారు.

# ఎంఇఓ -1ని నియమించాలి : ఉపాధ్యాయులు డిమాండ్



కుక్కునూర్,మేజర్ న్యూస్ : కుకునూరులో జరిగిన యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వాంకుడోత్.నాగేశ్వరరావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025 నూతన ఉపాధ్యాయులకు డిసెంబర్ నందు సప్లమెంటరీలో జీతాల బిల్లు చేయవలసి ఉన్నా అకస్మాత్తుగా ఒకటవ ఎంఇఓ బదిలీ అవ్వడం వలన ఆ బిల్లు ఆగిపోయి 71 మంది ఉపాధ్యాయుల మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు.

మండలంలోని అందరి ఉపాధ్యాయులకు డిసెంబర్ నెల జీతాలు చేయవలెనన్న 1వ ఎంఇఓ అవసరమైంది. జిల్లా విద్యాశాఖ అధికారి వారు స్పందించి వెంటనే 1వ ఎంఈఓ నీ నియమించాలని అలాగే ఈ నెలలోనే నూతన ఉపాధ్యాయులకు జీతభత్యాలు అందించుటకు జిల్లా విద్యాశాఖ అధికారులు ,ట్రెజరీ వారితో కలిసి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గున్న సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ టి రత్నా కిషోర్,జిల్లా కార్యదర్శి బి బాలకృష్ణ మహిళా వైస్ ప్రెసిడెంట్ ఎం బిందు మాధవి,కోశాధికారి భాస్కర్,సాయికుమార్, సరిత, లీల ప్రసన్న కుమార్, రాశి తదితర మండల కార్యవర్గం పాల్గొన్నారు.

## ఖాతాదారులకు లాభాలు పంచడం అభినందనీయం

**- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ**



కైకలూరు,మేజర్ న్యూస్ : బ్యాంకులో వచ్చిన లాభాల నుండి కొంతమేర ఖాతాదారులకు పంపిణీ చేయడం అభినందనీ యమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. బుధవారం కైకలూరు పట్టణంలోని విద్యాంజలి కాలేజ్ సమీపంలో శ్రీకృష్ణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకు వారు ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొని ఖాతాదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులో 2016- 2017 సంవత్సరం నుండి 2024- 2025 వరకు ఖాతాదారులు వాడిన లావాదేవీల నుండి 38 శాతం డివిడెంట్ లాభాలను పంచడం అభినందనీ యమన్నారు. ఇలా లాభాలు పంచడం ద్వారా బ్యాంకుల పై ఖాతాదారులకు మంచి అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. సొసైటీ బ్యాంకులు గ్రామాలకు పట్టుకొమ్మలు వంటివని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, ప్రజా ప్రతినిధులు, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డేటా సెంటర్ ప్రాజెక్టుల్లో ఎఫ్‌డీఐలకు ప్రోత్సాహం

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్ :** డేటా సెంటర్ ప్రాజెక్టుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డిఐ) కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ ప్రసాద చెప్పారు.

భారత దేశంలో డేటా సెంటర్ ప్రాజెక్టులలో విదేశీ పెట్టుబడుల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబ డిదారులకు అనుకూలమైన విధానాలను అమలుచేస్తు న్నామని చెప్పిన కేంద్ర మంత్రి , ఇందులో భాగంగానే 11 అక్టోబర్ 2022 న గెజిట్ నోటిఫికేషన్ 13/1/2017–ఐఎన్‌ఎఫ్ జారీ చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా డేటా సెంటర్లను మౌలిక సదుపాయాల ఉప రంగాల హార్మోనైజేషన్ మాస్టర్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. భారతదేశం ఆకర్షణీయమైన మరియు పెట్టుబడుదారులకు అనుకూలమైన గమ్యస్థానంగా ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ఎఫ్‌డిఐ విధానాన్ని నిరంతరం సమీక్షిస్తుందని, ఇందుకోసం పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సంఘాల సంస్థల ప్రతినిధులతో విస్తృత సంప్రదింపులు జరుపుతూ వెళుతున్నామని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ డేటా సెంటర్ ప్రాజెక్టుల్లోకి ఎఫ్‌డిఐ ల ప్రవాహాన్ని ప్రభావితం చేసే పన్ను సంబంధిత అనుమతులు, పర్యావరణ ఆమోదాలు వంటి కీలకమైన విధానపరమైన విషయాల్లో అడ్డంకులు లేకుండా చూడాలని కోరారు.

# పేకాట, కోడిపందాలపై ఉండి పోలీసుల దాడి




**ఉండి,మేజర్ న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారు అనే సమాచారంతో ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా ఆయన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 3700 రూపాయల నగదు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ,పాములపర్రు గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7,500 రూపాయల నగదు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం ఉండి మండలం పాందువ్వ గ్రామంలో కోడి పందాలు స్థావరంపై దాడి చేసి 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 7,700 రూపాయలు నగదు ఒక కోడిపుంజుని ఒక కోడి కత్తిని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలియజేశారు.

# వైఎన్ కళాశాలలలో రిటైర్డ్ టీచర్స్ సమావేశం




**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక వైఎన్ కళాశాలలో పెన్షనర్స్ డే సందర్భంగా బుధవారం రిటైర్డ్ కాలేజీ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్ సి టి ఏ నరసాపురం యూనిట్ అధ్యక్షులు నందుల సీతారామారావు అధ్యక్షత వహించారు. సీతారామారావు మాట్లాడుతూ శ్రీ నకార, చంద్ర సూడ్ల కృషి ఫలితంగా 1982 డిసెంబర్ 17వ తేదీన రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అమలులోకి వచ్చిందన్నారు.

యూనిట్ ట్రెజరర్ రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి కె.వి.ఎస్.సి అప్పారావు, పొన్నపల్లి శ్రీరామారావు పెన్షన్కు సంబంధించిన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏబీఎస్ మూర్తి, పొన్నాడ సుబ్రహ్మణ్యములను సభ్యుల సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, ఎం నాగేశ్వర రావు, బొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఉద్యోగినుల పాలాభిషేకం





**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు 180 రోజుల పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జి.ఓ. 70 ఇచ్చిన సందర్భంగా,ఏలూరు జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు ఆధ్వర్యంలో మహిళా విభాగం సభ్యులతో ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగినిలు పాల్గొని 'థాంక్స్ సీఎం సార్' అనే నినాదాలతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పటినుంచో మహిళా ఉద్యోగులు ఎదురుచూస్తున్న వెసులుబాటు ఈజీవో ద్వారా కల్పించారని అన్నారు.ఈ 180 రోజుల సెలవుని వారి సేవా కాలంలో పదవీ విరమణ చేసే వరకు గరిష్టంగా 10 సార్లు వినియోగించుకునేలా జిఓలో మార్గదర్శకాలు పొందుపర్చారరని,ఈ విషయంలో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ ముఖ్యమంత్రితో పలుమార్లు కల్సి చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి స్పందించారని వివరించారు. అదే విధముగా 12 వ పి ఆర్ సి ని త్వరగా ఏర్పాటు చేసి మెరుగైన ఐర్ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలును దశల వారిగా విడుదల చేయాలని కోరారు.కార్యదర్శి రామారావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగినిలు నిన్నటి నుంచి సంబరాలు చేసుకుంటున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు.జె ఏ సి నాయకులు హరనాథ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉద్యోగుల కోసం పనిచేస్తున్న సంఘం ఏదైనా ఉన్నది అంటే అది ఏపీ ఎన్జీవో సంఘం అని తెలుపుతూ నిన్న సుమారు 5,900 మంది కానిస్టేబుళ్లు నియామకాలు చేసి 4,500గా ఉన్న స్టైఫండ్‌ని 12వేల రూపాయలుకి పెంచారని తెలుపుతూ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగులను ఆదుకొనేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** దివ్యాంగులను ఆదుకొనేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని,గుండుగొలనుకు చెందిన శ్రీ విగ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు పేరిచర్ల శ్యామల రాజు అన్నారు. బుధవారం సాయంత్రం సేవా సమితి కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్ద ద్వారా ప్రతినెల సహాయం పొందుతున్న 60 మంది దివ్యాంగులకు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దాత కంకటాల సత్యనారాయణ సమకూర్చిన దుప్పట్లను అందజేశారు. ఇదేవిధంగా ఇతర దాతలు సైదు సోమరాజు,మోరు హేమరాజు దివ్యాంగుల కు భోజనం ఏర్పాటు చేశారు.దాతలను సేవా సమితి నిర్వాహకులు అ నిర్వాహకులు అభినందించారు.

# దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన వైసిపి నేత వడ్డీ రఘురాం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెంలోని రఘురాం నాయుడు నివాసంలో జిల్లాస్థాయి దివ్యాంగ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 20వ తేదీన తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగు జిల్లా స్థాయి సదస్సుకు ముఖ్య అధితిగా వడ్డీ రఘురామ్ నాయుడును ఆహ్వానించారు సంఘ జిల్లా నాయకులువారి సమస్యలు విని వాటి పరిస్కారం కొరకు తాను తప్పక కృషిచేస్తానని హమి ఇచ్చి 20వ తారీకున జరగనున్న కార్యక్రమానికి రు 10వేలు ఆర్థిక సహాయం అందించారు.

# పాదలాడలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని పొదలాడ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసినట్లు తెలుగుదేశం పార్టీ గ్రామధ్యక్షులు పాలా పార్వతి ధనసంపతరావు చెప్పారు. శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ సూచనలు అనుసరించి 13లక్షలతో సిమ్మెంట్ రోడ్ పనులు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పెచ్చేట్టి చంద్ర స్వామి, టీడీపీ బూత్ ఇంచార్జి దొంగ లక్ష్మణరావు,చోడే సంజీవరావు కాంట్రాక్టర్,టీడీపీమండల కార్యదర్శి పోతిరెడ్డి శ్రీనివాస్, కంతేరు సొసైటీ అధ్యక్షులు గంటా శ్రీనివాస్, టీడీపీ మండలం ఉపాధ్యక్షులు ముప్పిడి నర్సింహామూర్తి,పంచాయితీ కార్యదర్శి ఆర్. నరేష్, కునుకు సత్తిబాబు, వీరవల్లి నాగరాజు, దంపన బోయిన నాగరాజు, కాటూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దొమ్మేటి వెంకటేశ్వరావు, టీడీపీ నాయకులు వేంద్ర పోతురాజు తదితరులు పాల్గొన్నారు.